# సుజాతనగర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## -ఎమ్మెల్యే, కలెక్టర్ పిలుపు






కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ ,కొత్తగూడెం సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు అధ్యక్షతన సుజాతనగర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు  కేంద్రాన్ని ఎమ్మెల్య కూనంనేని సాంబశివరావు ,  కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ  రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు సూచిస్తూ , ప్రతి రైతు తమ పొలంలో ఫారంఫండ్ ను  ఏర్పాటు చేసుకోవటం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని వారు అంటూ , ధాన్యమునకు ప్రభుత్వం అందించే బోనస్ ని కూడా  పొందవచ్చని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శిరీష్  డిటి మహేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, టిపిసిసి సభ్యులు  నాగ సీతారాములు, ఏవో నర్మదా, సొసైటీ డైరెక్టర్లు బండి అమృతరావు , రామచంద్రావు, విజయ కుమారి,  వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, మానిటరింగ్ అధికారి సోమయ్య, ఏఈఓ శరత్ చంద్ర, నరసింహారావు, ప్రనూష, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు  చింతలపూడి రాజశేఖర్, రైతు నాయకులు, రైతు లింగం లక్ష్మయ్య, తాళ్లూరి ధర్మారావు, రైతు నాయకులు ,సంఘ సిబ్బంది పాల్గొన్నారు

# స్కౌట్స్ అండ్ గైడ్స్ రాజ్య పురస్కార్ సర్టిఫికెట్లు సాధించిన గాయత్రి విద్యానికేతన్ గైడ్స్ విద్యార్థినులు




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, పెర్క. నీరజ్ (ఎన్ 45 న్యూస్):భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ట్రైనింగ్ సెంటర్, జీడిమెట్ల, హైదరాబాద్ లో జనవరి 6 వ తేది నుంచి 10 వ తేది వరకు నిర్వహించిన రాజ్య పురస్కార్ టెస్టింగ్ క్యాంప్ ఫర్ గైడ్స్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన పోలవేని విష్ణు ప్రియ, అల్లెంకి మహాలక్ష్మి (9 వ తరగతి), కొత్తపల్లి వైశాలి (10 వ తరగతి) మరియు నేరెళ్ళ లాస్య ప్రియ (8వ తరగతి) లు రాజ్యపురస్కర్ టెస్టింగ్ క్యాంప్ లో ప్రతిభని చూపి రాష్ట్రపతి గైడ్ అవార్డ్ కు అర్హత సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డి సి పి కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులలో దేశ భక్తి, సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాన్ని పాఠశాలలో ఏర్పాటు చేసిన గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని ప్రశంసిస్తూ, రాష్ట్రపతి గైడ్ అవార్డ్ కి అర్హత సాధించిన గైడ్స్ విద్యార్థినులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ స్రవంతి









పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్ట పడితేనే పదవులు వస్తాయి.

## –మండల బిజెపి ప్రభారి విమల్ జైన్.

## బిజెపి మండల ప్రభారి ఆధ్వర్యంలో సన్నహాక సమావేశం.




బయ్యారం,ఎన్ 45 న్యూస్పార్టీ కోసం కష్ట పడితేనే ఏ పార్టీలో నైనా పదవులు వస్తాయని బిజెపి మండల ప్రభారి విమల్ జైన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తుమ్మల శ్రీనివాస్ ఆవరణలో బిజెపి ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం మండల బిజెపి అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కమిటీ ఎన్నిక సన్నాక ప్రభారి విమల్ జైన్ పాల్గొని మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పై పోరాటాలు చేస్తూ మరో వైపు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకు వెళ్లిన కార్యకర్తనే పార్టీ ముఖ్య కార్యకర్త గా గుర్తించటం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాలలో, మండలంలో మంచి పేరు సంపాదించుకొని ముందుకు వెళ్లడమే బిజెపి నాయకుడి లక్షణమని అన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ సూచన మేరకు మండల కమిటి లో ఖాళిగా ఉన్న పదవులు ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాక్షులు, కార్యదర్శి, కోశాధికారి,పదవులకు ఒక్కొక్క పోస్టుకు 4 నుండి6 గురు పేర్లు సూచించి పేర్లను నమోదు చేసుకొని బిజెపి భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అద్యక్షుడికి పంపుతున్నట్లు తెలిపారు.అదే విదంగా మండలంలో పలు గ్రామాల నుండి 25 మంది కార్యవర్గ సభ్యుల పేర్లతో లిస్టు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహబూబాబాద్ జిల్లా మాజీ అద్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు,జిల్లా కార్య వర్గ సభ్యులు మోకాళ్ళ విశ్వేశ్వర రావు,కురియాల చంద్రయ్య,దాసరి క్రాంతి, ఇల్లందు మండల ప్రబారీ అక్షయ్ రవి రాథోడ్, వన్నం రామారావు,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లలో ఆదివాసీలకు అన్యాయం జరిగిందని ఎమ్ పిడీఓ కి వినతి

### –తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ.



బయ్యారం,ఎన్ 45 న్యూస్బయ్యారం మండలంలో కచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లల్లో స్థానికులకు కాకుండా  ఎక్కడినుంచో వచ్చిన కొనిచర్ల మందాకిని,తూరుపాటి ఈశ్వరి,వీళ్లు ఇద్దరు కచనపల్లి కి వలస వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని మండల ఎమ్ పి డీ ఓ విజయ లక్ష్మి కి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ వినతి పత్రం అందించారు.వలసవచ్చిన వాళ్లకు ఇండ్లు ఇవ్వడం మూలాన 5వ షెడ్యూల్ లో నివసిస్తున్న ఆదివాసులకు అన్యాయం జరుగుతుందనీ ఐదో షెడ్యూల్ భూభాగంలో నివసించే ఆదివాసులకే ఇండ్లు ఇవ్వాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్ చేశారు.ఏలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా నీస్పాక్షపాతంగా ఇందిరమ్మ ఇండ్లను బయ్యారం మండలం మొత్తం ఇవ్వాలని బయ్యారం మండల కమిటీ తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఏప అశోక్,హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని 30న  హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష ధర్నా



ఇల్లందు (అర్బన్ ఎన్ 45న్యూస్ దొడ్డ రాజు )- జేఏసీషేక్ యాకుబ్ షావలి, తాళ్లూరి కృష్ణ ,రామ్ సింగ్, మల్లెల వెంకటేశ్వర్లు , కొత్త పల్లి రఘు ఆధ్వర్యంలోఇల్లందు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ,సీఐటీయూ టి యూసీఐ హెచ్ ఎం ఎస్,,ఇఫ్ట్,టీటీజాక్,సీకే ఎచ్ పి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు నిరసన దీక్ష ధర్నాను జయప్రదం చేయాలని పిలుపుమేరకు ఇల్లందు జే కే సివిల్ కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు షేక్ యాకుబ్ షావలి తాళ్లూరి కృష్ణ రామ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు 8 సంవత్సరాలుగా పెరగలేదన్నారు. సింగరేణిలో రెండుసార్లు పర్మినెంట్ కార్మికుల వేతనాలు పెరగాయన్నారు. గత ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న పర్మినెంట్ కాంట్రాక్టు కార్మికులకు 30% కేసీఆర్ గవర్నమెంట్ పెంచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి 17 నెలలు గడిచిన వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తుందన్నారు, ? ఈ కార్యక్రమంలో టీయుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు, మంజు విజయ రాజేశ్వరి, ఫాతిమా తరుణ్ జమున గంగా సైదా బాబురావు దుర్గ లింగమూర్తి సుమన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.